# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక



**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 2 | సంచిక: 342 | పేజీలు: 4 | వెల: రూ.3/- | గురువారం 20 మార్చి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


## ఆరు గ్యారెంటీలు లక్ష్యంగా బడ్జెట్



- పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యం
- బడ్జెట్ మొత్తంగా రూ.3,04,965 కోట్లు
- మూలధన వ్యయం రూ.36,504 కోట్లు
- రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు
- మహాలక్ష్మీ పథకం కింద రూ.5,005 కోట్లు
- మహిళలతో రైస్ మిల్లులు, మినీ గోదాములు
- రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన భట్టి విక్రమార్క

**హైదరాబాద్, మార్చి 19 (ప్రభాత ఉదయం):** ఆరు గ్యారెంటీలకు భారీగా కేటాయింపులు చేస్తూనే....అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా భట్టి బడ్జెట్‌ను వండి వార్చారు. ఆయా రంగాలకు ఉన్నంతలో కేటాయింపులు చేశారు. ప్రధానంగా కేటాయింపుల్లో మహిళలకు పెద్దపీట వేశారు. రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు మెగా మాస్టర్ ప్లాన్ 2050 రూపొందించాం. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా కార్యాచరణ చేపడుతున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించాలనుకుంటున్న ఫ్యూచర్ సిటీకి మాత్రం కేవలం వంద కోట్లే కేటాయిచడం విశేషం. దీంతో ఎలా ముందుకు పోతారో చెప్పలేక పోయారు. ఇకపోతే ఆదాయంలో ప్రధాన వనరు మద్యం అమ్మకాలే కావడం విశేషం. తెలంగాణ బడ్జెట్ రూ.3,04,965 కోట్లు- కాగా.. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు- ఉందన్నారు. ఇక, మూలధన వ్యయం రూ.36,504 కోట్లుగా ఉ ందని పేర్కొన్నారు. బడ్జెట్ ప్రవేశ పెడుతూ..డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింటిలో మహిళకు తొలి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద బస్సులో ఉచిత ప్రయాణానికి రాష్ట్ర మహిళలకు రూ.5,005 కోట్లు- ఆదా అవుతుందని చెప్పుకొచ్చారు. అలాగే, ఉచిత గ్యాస్ సిలిండర్

..మిగతా 2లో



## ఢిల్లీకి మూటలు మోసేలా బడ్జెట్

### నెగిటివ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం తగ్గిపోయింది

### అంకెలు ఎందుకు ఆగమాయ్యాయో చెప్ప

### బడ్జెట్‌పై ఘాటు విమర్శలు చేసిన కేటీఆర్

**హైదరాబాద్, మార్చి 19 (ప్రభాత ఉదయం):** ఒక్క మాటలో ఈ బడ్జెట్ గురించి చెప్పాలంటే.. ఢిల్లీకి మూటలు పంపే బడ్జెట్‌లా ఉందని అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు గుప్పించారు. నీ తెలివి తక్కువ తనం వల్ల, నెగిటివ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం తగ్గిపోయిందని సిఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి నేరుగా విమర్శలు చేశారు.మీడియా ముందు రంకెలు వేయడం కాదు.. అంకెలు ఎందుకు ఆగమాయ్యాయో చెప్పు. గత బడ్జెట్ సందర్భంగా చెప్పినట్లు మీ బడ్జెట్ అంచనాలకు ఎందుకు చేరుకోలేకపోయింది. నమ్మి ఓట్లేసిన పాపానికి 4 కోట్ల మందిని ముంచిన బడ్జెట్ ఇది అంటూ విమర్శలు చేశారు.. పదేండ్ల ప్రగతి రథచక్రానికి పంక్చర్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇది. రేవంత్ రెడ్డి అసమర్థతకు, చేతగానితనానికి నిలువుటద్దం ఈ బడ్జెట్. వీరి అసమర్థతత, చేతకాని తనం వల్ల ఆకాశం నుంచి పాతాళం వైపు ఆర్థిక వ్యవస్థ పోతున్నదంటే కచ్చితంగా బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకోవాలి. కేసీఆర్ ఏడాదికి రూ. 40 వేల కోట్ల అప్పు జేస్తే రంకెలు వేశారు. కానీ ఇవాళ ఒక్క ఏడాదికి లక్షా 60 వేల కోట్లు- అప్పు చేసి కొత్త ప్రాజెక్టు కట్టలేదు. ఒక్క ఇటు-క పేర్చలేదు. ఒక్క గ్యారెంటీ- కూడా పూర్తిగా అమలుకు నోచుకోలేదు. ఈ బడ్జెట్‌ను చూస్తుంటే లక్షల కోట్ల అప్పు టార్గెట్ కనబడుతున్నట్టు- ఉందని కేటీ-ఆర్ పేర్కొన్నారు. తొండ ముదిరితే ఊరసవెల్లి అవుతదని పెద్దలు చెబుతారు. కానీ ఊరసవెల్లి ముదిరితే రేవంత్ రెడ్డి

..మిగతా 2లో

## 6 గ్యారంటీలకు పాతరేసేలా బడ్జెట్ రూపం



బడ్జెట్ పేరుతో ప్రజలను దారుణంగా మోసం పొంతన లేని కేటాయింపులతో గారడీ కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు

2

## హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్ గ్లోబల్ ఆఫీస్

### 2 వేల మంది ఉద్యోగులతో ప్రారంభించేందుకు నిర్ణయం

### తెలంగాణ ప్రభుత్వంతో కీలక ఒప్పందం.. సీఎం రేవంత్ సమక్షంలో కుదిరిన ఎంవోయూ



**హైదరాబాద్, మార్చి 19 (ప్రభాత ఉదయం):** అమెరికాకు చెందిన మల్టీ నేషనల్ సంస్థ మెక్ డోనాల్డ్‌తో తెలంగాణ ప్రభుత్వం తో కీలక ఒప్పందం చేసుకుంది. సంస్థ విస్తరణలో భాగంగా మెక్ డోనాల్డ్డ్ ఇండియా గ్లోబల్ ఆఫీస్ ను హైదరాబాద్ లో నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. త్వరలో 2,000 మంది ఉద్యోగులతో మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఇండియా ఆఫీసును నగరంలో ప్రారంభించనుంది. బుధవారం ఉదయం అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెక్ డోనాల్డ్ ఛైర్మన్, సీఈవో క్రిస్ కెంప్కెజెన్స్కితో పాటు సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా తమ గ్లోబల్ ఆఫీస్ ఏర్పాటు-కు సంబంధించి మెక్ డోనాల్డ్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో పెట్టు-బడుల ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా

..మిగతా 2లో







# బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం

## రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నరేష్ తేజ

గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి19(ప్రభాత ఉదయం)బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం అని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నరేష్ తేజ అన్నారు. బుధవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ గద్వాల జిల్లా కార్యాలయంలో ప్రెస్ మీట్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నరేష్ తేజ మాట్లాడుతూ... ఈ రోజు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి సరైన కేటాయింపులు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని 3 లక్షల కోట్ల పైచిలుకు బడ్జెట్ ప్రవేశపెడితే అందులో పట్టుమని 10 శాతం కూడా విద్యకు కేటాయించకపోవడం సిగ్గుచేటాని మాది ప్రజా ప్రభుత్వం, రాష్ట్ర భవిష్యత్తుకు మూలాధారమైన విద్యారంగానికి బడ్జెట్ లో 15% నిధులు కేటాయిస్తామని మేనిఫెస్టోలో పొందుపరిచిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని విస్మరించింది. రాష్ట్ర ప్రభుత్వమే నియమించిన విద్యా కమిషన్ 20% నిధులు కేటాయించాలని సూచించిన కూడా విద్యా కమిషన్ సూచనలను కూడా తుంగలో తొక్కింది.ఒకవైపు అధిక నిధులు కేటాయించాలనీ విద్యార్థులు పోరాటం చేస్తుంటే కూడా గత సంవత్సర కంటే తక్కువ నిధులను కేటాయించడమంటే దేనికి సంకేతమో ప్రభుత్వం సమాధానం చెప్పాలి.ఈ బడ్జెట్ కూడా ఓట్లు,సీట్లకోసం ప్రవేశపెట్టిన బడ్జెట్ గా %ూదీవ్రూ% భావిస్తున్నది.ఒకవైపు చిన్న రాష్ట్రాలైన ఈశాన్య రాష్ట్రాలు 12-13% నిధులు విద్యకు కేటాయిస్తుంటే తెలంగాణ రాష్ట్రంలో అది 7 శాతానికే పరిమితం కావడం శోచనీయం. ఒకవైపు పాఠశాలలు నిధుల కొరతతో శిథిలావస్థలో ఉన్న బిల్డింగ్స్ తో,కనీసం టాయిలెట్స్ కూడా లేకుండా దర్శనమిస్తున్నాయి. తెలంగాణలో 1023 పాఠశాలలు వున్నాయని,662 పాఠశాలలకు సొంత భవనాలు లేవని, సరైన వసతులు లేవని,విద్యలో ప్రపంచంతో పోటీపడలేక దశాబ్దకాలం పాటు వెనకబడి పోతున్నామని,వాటిని అధిగమించడానికే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రవేశపెడుతున్నామని మంత్రి గారు తమ ప్రసంగంలో ప్రస్తావించారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుని %ూదీవ్రూ% స్వాగతిస్తున్నది.కానీ వారి ప్రకటనను బట్టి చూస్తే పాత రెసిడెన్షియల్ స్కూల్స్ నీ మూసివేస్తారనే అనుమానం కలుగుతున్నది.ఇంటర్మీడియట్,వృత్తివిద్య కళాశాలలు, డిగ్రీ కళాశాలలు సౌకర్యాల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. పరిశోధన కేంద్రాలైన యూనివర్సిటీలు వాటి బడ్జెట్ కి సరిపడా బ్లాక్ గ్రాంట్ లేక విద్యార్థుల నుండి ప్రైవేటు యూనివర్సిటీల వలే ముక్కుపిండి ఫీజులు వసూలు చేస్తున్నాయి.హాస్టల్స్ సరిపడ లేక,అకడమిక్ బ్లాక్ లు తగినన్ని లేక, డిపార్ట్మెంట్లలో, హాస్టల్స్ లో మౌలిక వసతులు లేక పరిశోధనకు నిధులు లేక యూనివర్సిటీలు కొట్టుమిట్టాడుతున్నా, కేవలం 500 కోట్ల రూపాయలను మాత్రమే యూనివర్సిటీల అభివృద్ధికి కేటాయించడం అంటే వాటిని విస్మరించడమే అని %ూదీవ్రూ% భావిస్తున్నది.ఒక వైపు 8000 కోట్ల ఫీ రియింబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిల వల్ల విద్యార్థులు కనీసం సర్టిఫికెట్లు తీసుకోవడానికి కూడా అరిగోసపడుతుంటే,యాజమాన్యాల(ప్రైవేటు,ప్రభుత్వ) వేధింపులు తట్టుకోలేక విద్యను మధ్యలోనే ఆపేస్తుంటే బడ్జెట్ లో కనీస కేటాయింపులు చేయకుండా వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేసింది.పేద వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్రలో భాగంగానే ఇలాంటి నామమాత్రపు కేటాయింపులు చేసిందని %ూదీవ్రూ% స్పష్టంగా ఆరోపిస్తున్నది. వెంటనే బడ్జెట్ ను సవరించి 15% నిధులను కేటాయించి, విద్యారంగం పట్ల ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని %ూదీవ్రూ% డిమాండ్ చేస్తున్నది.లేకపోతే విద్యార్థి సమాజం నుండి ప్రతిఘటన ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మ శ్రీ, జిల్లా కార్యలాయం కార్యదర్శి మండ్ల నరేష, నగర్ ఉపాధ్యక్షులు వీరశేఖర్, %హీూాణ% కాలేజ్ అధ్యక్షులు రఘు వంశీ తదితరులు పాల్గొన్నారు.




## చిరు వ్యాపారాస్తులకు గొడుగులు అందజేత

కొత్తకోట, మార్చి 19(ప్రభాత ఉదయం) రోజురోజుకు ఎండ వేడిమి ఎక్కువవుతున్నం దున బుధవారం కొత్తకోట చౌరస్తాలోని చెప్పులు కుట్టే వారికి మరియు చిరు వ్యాపారులకు జె.ఎస్. రాములు ఫౌండేషన్ స్వచ్ఛంద సేవ సంస్థ నిర్వాహకులు అభయ ఫౌండేషన్, హైదరాబాద్ వారి సహకారంతో గొడుగులు అందజేశారు. ఎండాకాలంలో జీవనోపాధి నిమిత్తం రోడ్ల పక్కన చిన్న చిన్న వ్యాపారాలు నిర్వహించే వారికి ఎండ వేడి నుండి కాపాడుకునేందుకు తగు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో జె.ఎస్.ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు జె. సతీష్ రాజు,జె.కర్ణ కుమార్, జె.వి.సతీష్ ,జె. ఇజ్రాయిల్, జె.కళ్యాణ్, జె. అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్ గ్లోబల్ ఆఫీస్

మొదటి పేజీ తరువాయి...

మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఆఫీస్ హైదరాబాద్లో ఏర్పాటు చేసేందుకు ముందుకు రావటంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ గ్లోబల్ సెంటర్ తమ రాష్ట్రంలోనే స్థాపించాలని పలు రాష్ట్రాలు పోటీ పడుతున్న సందర్భంలో మెక్ డోనాల్డ్ సంస్థ తెలంగాణను తమ పెట్టు-బడులకు గమ్యస్థానంగా ఎంచుకోవడం గర్వంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గత 15 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్య అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వివరించారు. సంస్థకు అవసరమైన శిక్షణ నైపుణ్యమైన ఉద్యోగులను నియమించుకునేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ- సేవలు వినియోగించుకోవాలని సూచించారు. యూనివర్సిటీ-ని స్కిల్ జోన్ గా ఉపయోగించుకుని, ఇక్కడ శిక్షణ పొందిన వారికి గ్లోబల్ ఆఫీస్ లోనే కాకుండా, దేశ విదేశాల్లో తమ ఆఫీసులు, అవుట్ లెట్లలో ఉద్యోగాలు కల్పించాలన్నారు. మెక్ డోనాల్డ్‌కు అవసరమైన మొత్తం వ్యవసాయ ఉత్పత్తులను స్థానిక రైతులు సమకూర్చేలా అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. దీంతో రైతుల ఆదాయం పెరుగుతుందని, రాష్ట్ర వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు తోడ్పడుతుందని అభిప్రాయపడ్డారు. బెంగళూరు లాంటి ఇతర సిటీలతో పోలిస్తే హైదరాబాద్‌లో ప్రతిభావంతులైన నిపుణులతో పాటు- మెరుగైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన జీవన ప్రమాణాలున్నాయని మెక్ డోనాల్డ్ సీఈవో క్రిస్ కెంప్కెజెన్స్కి అన్నారు. అందుకే హైదరాబాద్ ను తమ గ్లోబల్ ఇండియా ఆఫీస్ సెంటర్ గా ఎంచుకున్నట్లు- చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా మెక్ డోనాల్డ్ నిర్వహిస్తున్న కమ్యూనిటీ- అభివృద్ధి కార్యక్రమాలను ఆయన వివరించారు. తదుపరి సంప్రదింపులు, ప్రభుత్వం సహకారంతో రాష్ట్రంలోనూ ఇటు-వంటి కార్యక్రమాలను చేపడుతామన్నారు. ప్రస్తుతం తెలంగాణలో 38 మెక్ డోనాల్డ్ ఔట్‌లెట్లు- ఉన్నాయి. ప్రతి ఏడాది మరో 3 లేదా 4 కొత్త ఔట్‌లెట్లను విస్తరించే ప్రణాళికలు ఉన్నాయి. కొత్తగా గ్లోబల్ ఇండియా ఆఫీసు ఏర్పాటు-తో రాష్ట్రంలోని యువతకు ప్రత్యక్షంగా పరోక్షంగా మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, మెక్ డోనాల్డ్ సీఈవోతో పాటు- గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ అధ్యక్షుడు స్కై ఆండర్సన్, చీఫ్ గ్లోబల్ ఇంపాక్ట్ ఆఫీసర్ జాన్ బ్యానర్, గ్లోబల్ ఇండయా హెడ్ దేశాంత కైలా పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలు లక్ష్యంగా బడ్జెట్

మొదటి పేజీ తరువాయి...



పథకం ద్వారా 433 కోట్ల రూపాయలను మహిళలు ఆదా చేసుకుంటు న్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అంతేగాక ఇందిరమ్మ ఇళ్లు మహిళల పేరుపై మంజూరుకు తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని చెప్పుకొచ్చారు. ఇక, మహిళలకు ఉద్యోగ అవకాశాల్లో కూడా దేశంలోనే అత్యధిక శాతం మన రాష్ట్రమే అవకాశాలు కల్పిస్తున్నదని వెల్లడించారు. తెలంగాణ ప్రజలు మమ్మల్ని నమ్మి అధికారం కట్టబెట్టారు. ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటూ పాలన సాగిస్తున్నాం. గత ప్రభుత్వ పాలనలో ఛిద్రమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం. తాత్కాలిక, దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పనిచేస్తున్నాం. కొందరు దుష్ప్రచారమే పనిగా పెట్టుకున్నారు. ప్రభుత్వ ప్రతి చర్యనూ నిందిస్తూ ఆరోపణలు చేస్తున్నారు. గత ప్రభుత్వం 2 పడక గదుల ఇళ్లు ఇస్తామని ప్రజలకు నిరాశ మిగిల్చింది. చైనా ప్లస్ వన్ వ్యూహంతో రాష్ట్రాన్నిగ్లోబల్ తయారీ కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. ప్రతి మండలంలో మహిళలతో రైస్ మిల్లులు, మినీ గోదాములు ఏర్పాటు- చేస్తాం. ఐకేపీ కేంద్రాల్లో కొన్న ధాన్యాన్ని మహిళా రైస్ మిల్లుల్లో మిల్లింగ్ చేయిస్తాం. ఆ బియ్యాన్ని ఎఫ్‌సీఐకి సరఫరా చేసే బాధ్యతను మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగిస్తాం. మండల మహిళా సమాఖ్యల ద్వారా ఆర్టీసీకి అద్దెకు 600 బస్సులు కేటాయిస్తాం. ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చట్టాన్ని అమలు చేస్తున్న మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఓఆర్ఆర్ ఫేజ్-2 నీటి సరఫరా ప్రాజెక్టు చివరి దశకు చేరుకుంది. ఫేజ్-2 ద్వారా హెచ్ఎండీఏలో విస్తరించిన ప్రాంతాలకు తాగునీరు అందిస్తాం. హైదరాబాద్‌లో సమగ్ర వరద నీటిపారుదల ప్రాజెక్టుకు రూ.5,942 కోట్లు- కేటాయిస్తాం. దేశానికి తలమానికంగా ఉండేలా ఫ్యూచర్ సిటీని రూపొందిస్తున్నాం. శ్రీశైలం- నాగార్జునసాగర్ రహదారుల మధ్య ఇది ఉంటుంది. 56 గ్రామాలు, 765 చదరపు కి.మీ విస్తీర్ణంలో దీన్ని ఏర్పాటు చేస్తున్నాం. ఫ్యూచర్ సిటీ-లో ఏఐ సిటీ-, ఫార్మా హబ్, స్పోర్ట్స్ సిటీ-, క్లీన్ ఎనర్జీ, ఇన్నోవేషన్ జోన్లు, మల్టీ మోడల్ కనెక్టివిటీ-, ఎలక్ట్రిక్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ఉంటాయి. ఈ ప్రాజెక్టును ఎఫ్‌సీడీఏ పర్యవేక్షిస్తుందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బడ్జెట్‌లో వివిధ రంగాలకు కేటాయింపులిలా ఉన్నాయి. పంచాయతీరాజ్ శాఖ- రూ.31,605 కోట్లు, వ్యవసాయశాఖ- రూ.24,439 కోట్లు, విద్యాశాఖ- రూ.23,108కోట్లు,మహిళా శిశుసంక్షేమశాకు రూ.2,862 కోట్లు,పశు సంవర్థకశాఖ- రూ.1,674 కోట్లు,పౌరసరఫరాల శాఖ- రూ.5,734కోట్లు,కార్మికశాఖకు రూ.900 కోట్లు,ఎస్సీ సంక్షేమం: రూ40,232 కోట్లు,ఎస్టీ సంక్షేమం- రూ.17,169 కోట్లు, బీసీ సంక్షేమం కోసం 11,405 కోట్లు కేటాయించారు. ఇకపోతే చేనేత రంగానికి- రూ.371 కోట్లు, మైనార్టీ సంక్షేమశాఖ- రూ.3,591 కోట్లు, పరిశ్రమలశాఖ- రూ.3,527 కోట్లు, ఐటీ- రంగం- రూ.774 కోట్లు, విద్యుత్ రంగం- రూ.21,221 కోట్లు, వైద్య రంగం- రూ.12,393 కోట్లు,పురపాలక రంగం- రూ.17,677 కోట్లు,నీటి పారుదలశాఖ- రూ.23,373 కోట్లు,రోడ్లు, భవనాల శాఖ- రూ.5,907 కోట్లు,పర్యాటక రంగం- రూ.775 కోట్లు,క్రీడలు- రూ.465 కోట్లు,అటవీ, పర్యావరణం- రూ.1,023 కోట్లు, దేవాదాయశాఖ- రూ.190 కోట్లు కేటాయించారు. ఆరు గ్యారంటీలకు- రూ.56,084 కోట్లు, రైతు భరోసా- రూ.18వేల కోట్లు,చేయూత పింఛన్లు రూ.14,861 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లు రూ.12,571 కోట్లు, మహాలక్ష్మి పథకానికి రూ.4,305 కోట్లు,గృహజ్యోతి- రూ.2,080 కోట్లు,సన్నాలకు బోనస్ రూ.1,800 కోట్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ- రూ.1,143 కోట్లు,గ్యాస్ సిలిండర్ రాయితీ- రూ.723 కోట్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా- రూ.600 కోట్లు,రాజీవ్ యువ వికాసం- రూ.6వేలకోట్లు,ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించారు.

# 6 గ్యారంటీలకు పాతరేసేలా బడ్జెట్ రూపం

హైదరాబాద్, మార్చి 19 (ప్రభాత ఉదయం): రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ ను పరిశీలిస్తే...డొల్ల అని తేలిపోయింది. ముఖ్యంగా గత బడ్జెట్ కేటాయింపులు, ఖర్చులను పరిశీలిస్తే పొంతనే లేదని తేలిపోయిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ బడ్జెట్ ద్వారా వెల్లడైందని, మొత్తంగా బడ్జెట్ తీరును విశ్లేషిస్తే... అబద్దాలు...అంకెల గారడీ...6 గ్యారంటీలకు పాతరేసేలా రాష్ట్ర బడ్జెట్ ఉందన్నారు బండి సంజయ్. ఓం భూం బుష్ అంటూ మాయ చేసేందుకే ప్రయత్నిస్తున్నట్లు- స్పష్టంగా కన్పిస్తోందన్నారు. అయినప్పటికీ బడ్జెట్ కేటాయింపులు పెంచి తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేసేందుకు బడ్జెట్ ను సాధనంగా ఉపయోగించుకోవడం సిగ్గు చేటని ఆయన విమర్శించారు. పైగా 10 సార్లు చెబితే అబద్ధమే నిజమైతుందనే నానుడిని బడ్జెట్ లో ప్రస్తావించిన కాంగ్రెస్ ప్రభుత్వం.... అదే ఒరవడిని కొనసాగించడం సిగ్గు చేటన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు, ఆచరణకు ఏమాత్రం పొంతన లేని బడ్జెట్ ఇదని, 6 గ్యారంటీలను పూర్తిగా తుంగలో తొక్కేశారని ఆయన విమర్శించారు. ఎన్నికలకు ముందు మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా పేర్కొన్న కాంగ్రెస్ నేతలు అధికారంలోకి వచ్చాక చిత్తుకాగితంగా మార్చినట్లు- తెలంగాణ ప్రజల తలసరి ఆదాయం భారీగా పెరిగినట్లు- బడ్జెట్ లో గొప్పలు చెప్పిన ప్రభుత్వం... అప్పుల వివరాలను కూడా బడ్జెట్ లో పొందుపరిచి ఒక్కో తెలంగాణ పౌరుడిపైనా, చివరకు పుట్టబోయే బిడ్డపైనా ఎంత అప్పు భారం ఉందో వాస్తవాలను వివరిస్తే బాగుండేదని ఆయన వ్యాఖ్యానించారు. మేనిఫెస్టోలో కాంగ్రెస్ పేర్కొన్న హామీలను పూర్తిగా గాలికొదిలేసినట్లు- ఈ బడ్జెట్ తో తేటతెల్లమైంది. మహిళలకు నెలనెలా రూ.2,500లు, తులం బంగారం, స్కూటీ- ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ గత బడ్జెట్ లోనూ నయాపైసా కేటాయించలేదు. ఈ బడ్జెట్ లోనూ ఆ ప్రస్తావన తీసుకురాకపోవడం దుర్మార్గం. 2 లక్షల ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగులకు నెలనెలా రూ.4 వేల నిరుద్యోగ భృతి ఇచ్చే అంశంపై బడ్జెట్ లో కేటాయింపులు జరపకపోవడం సిగ్గు చేటు-. ఇక విద్యా భరోసా ప్రస్తావనే లేదు. వృద్ధుల పెన్షన్ పెంపును ప్రస్తావించకుండా వారిని గాలికొదిలేసింది. నేటి బడ్జెట్ కేటాయింపులను చూస్తుంటే...కాంగ్రెస్ తిరోగమనమ పాలనకు నిలువుటద్దం ఈ బడ్జెట్ అని తేలిపోయింది. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న 420కిపైగా హామీల్లో 10 శాతం కూడా అమలయ్యే అవకాశం కన్పించడం లేదన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో 2 లక్షల 91 వేల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆచరణలోకి వచ్చేసరికి రూ.2 లక్షల కోట్లు- కూడా ఖర్చయిన దాఖలాల్లేవు. కోతలు కోయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ సర్కార్ ను మించిపోయింది. గతంలో దళిత బంధు పేరుతో కేసీఆర్ ప్రభుత్వం 2023లో రూ.17 వేల కోట్లకు పైగా కేటాయించినా....ఆచరణలో మాత్రం నయాపైసా ఖర్చు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే దారిన నడుస్తోంది. గత బడ్జెటట్ లో ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున నిర్మిస్తామని పేర్కొంటూ ఇందిరమ్మ ఇండ్ల కోసమే రూ.7,500 కోట్లను కేటాయించిన ప్రభుత్వం ఆచరణలోకి వచ్చే సరికి



నయా పైసా ఖర్చు చేయలేదు ఒక్క ఇల్లు కూడా కట్టియ్యలేదు. గత ఆర్థిక సంవత్సరంలో వైద్య రంగం అస్తవ్యస్తంగా మారింది. ఆసుపత్రుల్లో మందులిచ్చే పరిస్థితి లేదు. నేతన్నలను పూర్తిగా వంచించేలా బడ్జెట్ లో కోత విధించారు. ఆటో డ్రైవర్ల సంక్షేమ సంఘం ఏర్పాటు- ఊసు లేదు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం స్విగ్గీ, జొమాటో, అమెజాన్ వంటి సంస్థల్లో పనిచేసే గిగ్ వర్కర్స్ కు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని నిర్ణయిస్తే.... తెలంగాణలో గిగ్ వర్కర్ల సంక్షేమ బోర్డును ఏర్పాటు- చేసి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ లో ఆ ఊసే ప్రస్తావించకపోవడం సిగ్గు చేటు-. ఇక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను ఈ బడ్జెట్ లో పూర్తిగా విస్మరించింది. ఉద్యోగుల డీఏలు, పెండింగ్ సమ్యలు, పీఆర్సీ ప్రస్తావనే లేదన్నారు. కులగణన పేరుతో బీసీ రిజర్వేషన్లలో కోత విధించిన పార్టీ బడ్జెట్ కేటాయింపుల్లోనూ బీసీ కులాల సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసింది. అంబేద్కర్ అభయ హస్తం పేరుతో దళితులకు రూ.12 లక్షల చొప్పున ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ... బడ్జెట్ లో కనీసం ఆ ప్రస్తావన కూడా తీసుకురాకపోవడం సిగ్గు చేటన్నారు. తెలంగాణలో వైద్య, విద్యా రంగాల దుస్థితి దారుణంగా ఉంది. సర్కారీ ఆసుపత్రుల్లో సూది, మందులు, కాటన్ కూడా లేక అల్లాడుతుంటే నిధులు పెంచకుండా పేద రోగులను గాలికొదిలేసింది. ఎన్నికల్లో విద్యకు పెద్ద ఎత్తున కేటాయింపులు చేస్తామని హామీనిచ్చిన కాంగ్రెస్ నేతలు బడ్జెట్ కేటాయింపులను చూస్తే పొంతనే లేదు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించారు. రైతు సంక్షేమ రాజ్యంగా మారుస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ నేతలు... రైతు రాబందు రాజ్యంగా మార్చేలా బడ్జెట్ కేటాయింపులు చేయడం దుర్మార్గం. 20 లక్షల మందికి పైగా రైతులకు నేటికీ రుణమాఫీ కాలేదు. అయినప్పటికీ బడ్జెట్ లో ఆ ఊసే ప్రస్తావించకుండా రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల మంది రైతు కుటు-ంబాలను దారుణంగా వంచించింది. కోటి మంది రైతు కూలీలకు ఏటా రూ.12 వేల ఆర్థిక సాయం ఇస్తామని హామీనిచ్చిన ప్రభుత్వం.... వాటికి కేటాయింపులు జరపకపోగా సిగ్గు లేకుండా అబద్దాలను వల్లించడం దారణం అన్నారు. ఆదాయ, వ్యయాలను చూస్తుంటే అప్పులు చేయడం, ఆస్తులు అమ్మడం తప్ప మరో మార్గం లేదన్నట్లు-గా కాంగ్రెస్ పాలన మారింది. కేసీఆర్ ప్రభుత్వం ఏటా రూ.67 వేల కోట్ల అప్పు చేస్తే... రేవంత్ రెడ్డి ప్రభుత్వం 15 నెలల్లోనే రూ.1.58లక్షల కోట్లు అప్పు తీసుకురావడాన్ని చూస్తుంటే..... అప్పులు చేయడంలో, ఆస్తుల అమ్మడంలో, దివాళా తీయడంలో, ప్రజలపై భారం మోపడంలో, అబద్దాలను ప్రచారం చేయడంలో, అవినీతి, దోపిడీలో కేసీఆర్ ప్రభుత్వాన్ని మించిపోయినట్లు- కన్పిస్తోంది. కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా 6 గ్యారంటీల అమలు కోసం ఈ బడ్జెట్ లో కేటాయింపులను చేసేలా సవరణలు చేయాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. అట్లాగే బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రవేశపెట్టిన బడ్టెట్ కేటాయింపులకు, వాస్తవిక ఖర్చు వివరాలతోపాటు- కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది బడ్జెట్ కేటాయింపులు, వాస్తవిక ఖర్చు వివరాలను ప్రజల ముందుంచాలని కోరుతున్నామని బండి సంజయ్ అన్నారు.

# ఢిల్లీకి మూటలు మోసేలా బడ్జెట్

మొదటి పేజీ తరువాయి...

అయితడని ఈబడ్జెట్ చూసిన తర్వాత అర్థమవుతుంది. సంక్షేమానికి సమాధి.. అభివృద్ధికి అడ్రస్ గల్లంతు.. ప్రజలకు ఇచ్చిన హామీలకు ఘోరీ కట్టి.. పార్టీ కార్యకర్తలకు మాత్రం వీళ్ల అబ్బ సొత్తు.. పప్పుబెల్లం లాగా 6 వేల కోట్లు- పంచి పెడుతారట. కార్యకర్తలకు ఇస్తామంటే చూస్తూ ఊరుకోవడానికి ఈ రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరు. పప్పుబెల్లంలాగా పంచి పెడుతామంటే.. అది యువ వికాసం కాదు కాంగ్రెస్ వికాసం అయితది అని కేటీఆర్ మండిపడ్డారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌పై బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ విమర్శలు గుప్పించారు. బడ్జెట్‌లో తెలంగాణ ఆడబిడ్డకు తీరని అన్యాయం చేశారని ఆయన అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన ఆయన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ-లు గోవిందా అని అర్థమైందని పేర్కొన్నారు. ఏడాది దాటిన ఉద్యోగాల ఊసే లేదని.. బిఆర్ఎస్ హయాంలో వచ్చిన నోటిఫికేషన్లు తామే ఇచ్చినట్లు- కాంగ్రెస్ నేతలు చెప్పుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన తులం బంగారం, మహిళలకు నెలకు రూ.2వేలు, రూ.4వేలు పెన్షన్లు ఇస్తామన్న పాతరేశారని మండిపడ్డారు. కులగణన సర్వే పేరుతో వెనుకబడిన వర్గాలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ఎజెండా నెరవేర్చాల్సిన సమయం 40 శాతం గడిచిపోయిందని గుర్తు చేశారు. ప్రభుత్వం అందమే సక్కగా లేదు కానీ.. అందాల పోటీ-లు పెట్టేందుకు సిద్ధమవుతున్నారని విమర్శించారు. రంకెలు కాదు రేవంత్ రెడ్డి.. అంకెలు ఎక్కడ పోయినాయి అని ప్రశ్నించారు. ఆకాశం నుంచి బడ్జెట్ పాతాళానికి పడిపోతుందని.. పాలన చేతకాని ప్రభుత్వం.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.

# హైడ్రా పేరుతో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

## కమిషనర్ ఏవీ రంగనాథ్



హైదరాబాద్, మార్చి 19 (ప్రభాత ఉదయం): హైడ్రా పేరిట ఎవరైనా లావాదేవీలు చేసినా, అవకతవకలకు పాల్పడినా కఠిన చర్యలుంటాయని కమిషనర్ ఏవీ రంగనాథ్ హెచ్చరించారు. ఆధారాలుంటే తన దృష్టికి తీసుకురావాలని, నిరూపణ అయిన పక్షంలో హైడ్రా ఉద్యోగులైతే సస్పెండ్ చేయడంతోపాటు కఠిన చర్యలుంటాయన్నారు. ఏసీబీ, విజిలెన్స్, స్థానిక పోలీస్ స్టేషన్లలోనూ ఫిర్యాదు చేయవచ్చన్నారు. నోటీసులు ఇచ్చి హైడ్రా లావాదేవీలు చేస్తుందన్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆరోపణలపై మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో రంగనాథ్ స్పష్టతనిచ్చారు. హైడ్రా పేరు చెప్పి వసూళ్లకు పాల్పడే ఎవరినీ వదలబోమని, అవకతవకలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని రంగనాథ్ హెచ్చరించారు.

### బండారి శంకర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసి సన్మానించిన

# హనుమాన్ నగర్ బస్తీ ప్రజలు

బుద్వేల్, మార్చి19(ప్రభాత ఉదయం): తమకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని అసెంబ్లీలో ప్రస్తావించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ ను బుధవారం హనుమాన్ నగర్ బస్తీ ప్రజలు, యువకులు కలసి సన్మానించారు. గుడిమల్కాపూర్ కూరగాయల మార్కెట్ కమిటీ సభ్యులు బండారి శంకర్ నేతృత్వంలో హను మాన్ నగర్ కు చెందిన ప్రజలు మైలార్ దేవ పల్లిలోని ఎమ్మెల్యే నివాసం లో ప్రకాశ్ గౌడ్ ను కలిశారు. హనుమాన్ నగర్ లో నివసిస్తున్న వారికి ఇండ్ల పట్టాలు ఇవ్వాలని మీరు మాట్లాడిన తీరు మాకు ఎంతో తృప్తినిచ్చిందన్నారు. నలభై సంవత్సరాలుగా ఇండ్లు నిర్మిం చుకుని జీవిస్తున్న తమకు



ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్‌ను సన్మానించిన హనుమాన్ నగర్ ప్రజలు. చిత్రంలో గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ సభ్యులు బండారి శంకర్

ఇప్పటికైన ఇండ్ల పట్టాలు ఇప్పించాలన్నారు. గుడి మల్కాపూర్ కూరగాయల మార్కెట్ కమిటీ సభ్యుడు బండారి శంకర్, బీసీ నాయకులు చెరుకు అమరేందర్ లు మాట్లాడుతూ, ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ప్రజా నాయకుడన్నారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నేటికి ప్రజల కోసం పోరాడే నాయకుడుగా ఉన్నారన్నారు. ఆయన నాయకత్వంలో హనుమాన్ నగర్ వాసులకు ఇండ్ల పటాలు ఇప్పించడానికి తాము కూడా కలసి పనిచేస్తామన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సీ హెచ్ వెంకటేశ్, వి. దశరథ్, ఎస్ శ్రీను, వి.అంజనేయ లు, ఎం.వెంకటేశ్, వి.రాములు, ఇ. హనుమంతులు ఉన్నారు.


ఇఫ్తార్ విందులో విద్యుత్ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతున్న టీజీ ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారాఫ్

## రంజాన్ మాసంలో విద్యుత్ ఉద్యోగులు పనితీరు బేస్: సిఎండి ముషారఫ్

### విద్యుత్ ఉద్యోగులకు టీజీఎస్పీడీసీఎల్ రంజాన్ శుభాకాంక్షలు

రాజేంద్రనగర్, మార్చి 19(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో విద్యుత్ ఉద్యోగుల ఇతహాద్ యూనియన్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగ పురస్కరించుకొని ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో టీజీ ఎస్పీడీసీఎల్ సీఎం డి ముషారావ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎండి ముషారపు మాట్లాడుతూ... రంజాన్ మాసంలో విద్యుత్ ఉద్యోగులు సరఫరా అందించడంలో చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. ఆ దిశలోనే రాబోయే రెండు నెలలు కూడా వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఉద్యోగులకు సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. సంస్థ అభ్యున్నతి కోసం ఉద్యోగులు పనిచేస్తూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బహదూర్ పుర శాసనసభ్యులు మోబిన్, మాజీ శాసనసభ్యులు అహ్మద్ భాషా ఖాద్రీ, హైదరాబాద్ సౌత్ ఎస్ ఈ సోమిరెడ్డి, బేగం బజార్ డివిజన్ డి ఈ ఫరహత్ అలీ, ఇతహాద్ యూనియన్ ప్రతినిధులు షాకీర్, బాసిథ్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు


వనం నరసింహా మాదిగ

## ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడం సంతోషకరం


### వనం నర్సింహ్మా మాదిగ

బుద్వేల్, మార్చి19(ప్రభాత ఉదయం): ఏస్సీ రిజర్వే షన్లను ఏబీసీ లుగా వర్గీకరిస్తు తెలంగాణ అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించడం సంతోషకరమని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు వనం నర్సింహ్మా మాదిగ అన్నారు. అందుకు సహకరించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మంద క్రిష్ణ మాదిగ నేతృత్వంలో 30 సంవత్సరాలుగా జరిగిన ఆలుపెరుగని పోరాటంలో చివరకు విజయం మాదిగలు, మాదిగ ఉపకులాలలకే దక్కిందన్నారు. ఈ పోరాటంలో ముందుండి పోరాడిన మంద క్రిష్ణ మాదిగను మాదిగ, మాదిగ ఉపకులాలు ఎన్నటికి మరిచిపోలేవన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమంలో అనువులు బాసిన మాదిగ అమర వీరులకు మాదిగ జాతి సదా రుణపడి ఉంటుందన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం పోరాడిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.

### ఫైర్ ఇంజన్‌కు తగిలి క్రింద పడ్డ

# మహిళా యువ డాక్టర్ మృతి

బుద్వేల్, మార్చి19 (ప్రభాత ఉదయం) : కేర్ ఆసుపత్రిలో ఇంటర్న్ షిప్ చేస్తున్న కిషన్ బాగ్ ప్రాంతానికి చెందిన డాక్టర్ సోహ ఫాతిమా అనూద్ (23) బుధవారం ఉదయం 9గంటల ప్రాంతం లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈ సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉప్పర్ పల్లి 167 పిల్లర్ సమీపంలో పీవీ నర్సింహ్మారావు ఎక్స్ ప్రెస్ వే ర్యాంపు వద్ద జరిగింది. వివరాలు ఈ విదంగా ఉన్నాయి. బహదూర్ పుర నియోజకవర్గం కిషన్ బాగ్ మతిన్ కాలనీ కాలేఖ్ మసీదు పక్కన నివాసం ఉండే మహ్మద్ "సైపుద్దీన్ కుమార్తె డాక్టర్ సోహ ఫాతిమా అనూద్(23) ఎంబీబీఎస్ పూర్తి చేసింది. నగరంలోని కేర్ ఆసుపత్రిలో ఇంటర్న్ షిప్ చేస్తుంది. బుధవారం ఉదయం 9:30 గంటల


రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మహిళ డాక్టర్

ప్రాంతంలో టీఎస్12ఈహెచ్ 9225 నెంబర్ స్కూటీ పై ఉప్పర్ పల్లి నుంచి నగరంలోని కేర్ ఆసుపత్రికి వెళ్తుంది. ఆమె ద్విచక్ర వాహనం పిల్లర్ నెంబర్ 167 వద్ద కు రాగానే ముందుగా వెళుతున్న ఫైర్ ఇంజన్ వాహానానికి తగిలింది. క్రింద పడిపోయింది. అక్కడిక్కడే మరణించారు. సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోసుమారం నిమిత్తం ఉస్మానియా మార్చ్యూరీకి తరలించారు. సోహ పాతీమా ఆసూద్ తండ్రి మహ్మద్ సైపుదీన్ తన కూతురును రాజేంద్రనగర్ ఫైర్ స్టేషన్ కు చెందిన ఫైరింజన్ ఢీ కొట్టడం వల్లనే మరణించిందని రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న ఇన్స్ పెక్టర్ క్యాస్ట్రో నేతృత్వంలో ఎస్ఐ రాజ్ కుమార్ దర్యాప్తు చేస్తున్నారు.


ఎం ఎం పహాడిలో ఆస్తి పన్ను చెల్లించని దుకాణాన్ని సీజ్ చేస్తున్న రెవెన్యూ అధికారులు

## ఆస్తిపన్ను బకాయిలు చెల్లించని దుకాణం సీజ్

బుద్వేల్, మార్చి19(ప్రభాత ఉదయం): బకాయిపడ్డ రూ. 12 లక్షలను చెల్లించకుండ కాలయాపన చేస్తున్న ఓ దుకాణాన్ని రాజేంద్రనగర్ సర్కిల్ రెవెన్యూ విభాగం అధికారులు బుధవారం సీజ్ చేశారు. వివరాలను డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్ వెల్లడించారు. ఎం ఎం పహడీలో ఓ దుకాణదారుడు రూ. 12లక్షల ఆస్తి పన్ను చెల్లించాలి. ఆతనికి ఎన్ని సార్లు ఆస్తి పన్ను కట్టమని చెప్పినా పట్టించుకోవడం లేదు. వడ్డి పై 90శాతం తగ్గింపు ప్రకారం అతనికి రూ. 3లక్షలు ఆదా అవుతుంది. అయినా అతను పట్టించుకోక పోవడంతో బుదవారం అతని దుకాణాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు.

### ఆశా వర్కర్ల హామీలను

# వెంటనే అమలు చేయాలి

### ఆశా వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు పద్మ






గద్వాల టౌన్,మార్చి19(ప్రభాత ఉదయం)ఆశా వర్కర్లకు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి, ఆశా వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు పద్మ డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు బుధవారం కలెక్టరేట్‌ను ముట్టడికి యత్నించారు. పోలీసులు లోపలికి వెళ్లకుండా అడ్డగించడంతో ఐడీఓసి గేటు ముందు సుమారు నాలుగు గంటలపాటు బైఠాయించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటియు జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు వివి నరసింహ్మా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆశా వర్కర్లకు రూ.18 వేల వేతనం చెల్లిస్తానని హామీ ఇచ్చిందని అన్నారు. కానీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన ఇప్పటివరకు ఆశాలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని అన్నారు ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న ఆశాలపై అణచివేత ధోరణి ప్రదర్శిస్తున్నదని విమర్శించారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలోనే ఆశా వర్కర్లకు రూ.18,000 ఫిక్స్ వేతనాన్ని నిర్ణయించి పిఎఫ్, ఈయస్ఐ, సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పద్మ, సోనీ మాట్లాడుతూ ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తిచేసిన ఆశాలకు ఏఎన్ఎం పోస్టుల్లో ప్రమోషన్స్ సౌకర్యం కల్పించాలని, వెయిటేజ్ మార్కులు నిర్ణయించి వెంటనే అమలు చేయాలని , ఏఎన్ సి, పిఎన్ సి తదితర టార్గెట్లను విధించి తమను ఇబ్బందులకు గురి చేయవద్దని రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు చెల్లించి ఇస్తున్న పారితోషకాలలో సగం పెన్షన్ గా నిర్ణయించి అమలు చేయాలని తదితర న్యాయబద్ధమైన డిమాండ్ల గురించి పోరాటం చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు, ఖాళీగా ఉన్న ఆశా పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తే ఆశా వర్కర్లకు కూడా పని భారాన్ని తగ్గించినట్లు అవుతుందని అన్నారు. అనంతరం కలెక్టరేట్ లోకి చొచుక పోయారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ లు లక్ష్మీనారాయణ, నర్సింగ రావులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు కాంతమ్మ పద్మ ,నాగ ప్రమీల, రేణుక, సునీత, అభేద, శ్వేత, జయలక్ష్మి, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్‌ను సన్మానిస్తున్న మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల కమిటీ నాయకులు

### బీసీ రిజర్వేషన్ బిల్లును

## ఆమోదించడం సంతోషకరం

బుద్వేల్, మార్చి19(ప్రభాత ఉదయం): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించడానికి ముందుకురావడం సంతోషకరమైన విషయమని రాజేంద్రనగర్ సర్కిల్ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల కమిటీ ప్రతినిధులు కె.క్రిష్ణమాచారి, డి.సత్యనారాయణ ముదిరాజ్, కె.యాదయ్య ముదిరాజ్ లు అన్నారు. బీసీ రిజర్వేషన్ల కు సంబంధించిన బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదింపచేసిన ముఖ్యమం త్రి ఎ.రేవంత్ రెడ్డి, మంత్రివర్గంలోని మంత్రులకు, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బుదవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బోర్లాగ్ గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ ను బీసీ సంఘాలు ఘనం గా సన్మానించాయి. బీసీలకు ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ నిరంతరం అండగా నిలవాలని కోరారు. ఎమ్మెల్యేను సన్మానించిన వారిలో గుడిమల్కాపూర్ పూల మార్కెట్ కమిటీ సభ్యులు బండారి శం కర్, చెరుకు అమరేందర్, వ్యవసాయ విశ్వవిద్యాలయం బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు , భిక్షపతి. జి అంజయ్య గౌడ్, నాయకులు పుంజాల శ్రీనివాస్ గౌడ్, కొండల్ ముదిరాజ్, ఎన్.రాధాక్రిష్ణ. వేముల రామక్రిష్ణ. శ్రీకాంత్, కరణం రఘు ముదిరాజ్, వేముల రమేశ్ లు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్

### ఈ నెల 21 నుంచి జరుగనున్న

## 10వ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### విద్యార్థులకు ఇబ్బందులు కలుగ కుండ అన్ని చర్యలు. గురువారం సాయంత్రం నుంచే సెంటర్‌లో ఏ గదిలో పరీక్ష రాయనున్నారో తెలుసుకునే వెసులు బాటు

### రాజేంద్రనగర్ ఎం ఈ ఓ శంకర్ రాథోడ్ వెల్లడి

బుద్వేల్, మార్చి 19(ప్రభాత ఉదయం): ఈ నెల 21 నుంచి జరుగనున్న 10వ తరగతి వార్షిక పరీక్షల సందర్భంగా, రాజేంద్రనగర్ మండలం పరిధిలోని 22 పరీక్ష కేంద్రాలలో 5004 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారు. విద్యార్థులు రాసే మొట్టమొదటి వార్షిక ప్రభుత్వ పరీక్షల సందర్భంగా వారు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నారు. వివరాలను ఎం ఈ ఓ శంకర్ రాథోడ్ వెల్లడించారు. ఉదయం 9 :30 గంటల నుంచి 12:30 గంటల వరకు పదవ తరగతి పరీక్షలు ఉంటాయన్నారు. పరీక్షా కేంద్రాలలో లైటింగ్ ఉండే విధంగా, ఫాన్స్ తిరిగే విధంగా, డ్యూయల్ డెస్క్ బెంచ్ లు ఏర్పాటు ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఏవైనా అనారోగ్య సమస్యలు వస్తే వైద్యం అందించడానికి ఒక ఏఎన్ఎం అందుబాటులో ఉంటారన్నారు. పరీక్షా కేంద్రాలలో హాల్ టికెట్ నెంబర్ ఏ గదిలో పడుతుందో తెలియజేయడానికి పాఠశాల బయట, ప్రహరీ లోపల, తరగతి గది బయట మూడు చోట్ల నోటీస్ బోర్డులు ఉండేటట్లు చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యార్థులు సమయానికంటే ముందే పరీక్షా కేంద్రానికి వచ్చి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాయాలి అన్నారు.

### సీసీ రోడ్డు నిర్మాణ పనులలో

# నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

కూకట్‌పల్లి, మార్చి 19 (ప్రభాత ఉదయం) అభివృద్ధి నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే ఎంతటి వారైనా సహించేది లేదని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి ప్రధాన రహదారిలోని ఎల్లమ్మ చెరువు వద్ద నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గోవింద్ హోటల్ చౌరస్తా నుండి ఎల్లమ్మ చెరువు వరకు జరుగుతున్న వరద నీటి పైప్ లైన్ పనులు, సీసీ రోడ్డు నిర్మాణ పనులలో భాగంగా పైప్ లైన్ పనులన్నీ పూర్తయ్యాయని అన్నారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులు కూడా త్వరలోనే పూర్తిచేస్తామని అన్నారు. ప్రధాన రహదారి కావడంతో ట్రాఫిక్ ను మళ్లిస్తూ, సీసీ రోడ్ల నిర్మాణ పనులను దశలవారీగా పూర్తిచేస్తున్నామని తెలియ చేసారు. ఎల్లమ్మ చెరువు వద్ద నిర్మిస్తున్న సీసీ రోడ్డును నాణ్యత ప్రమాణాలతో యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్ కు తెలియచేసారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, కుమార్, రామకృష్ణ, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, కాంట్రాక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.




ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్‌ను సన్మానిస్తున్న వేముల రామకృష్ణ

## బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం తెలపడం సంతోషకరం: వేముల రామక్రిష్ణ

బుద్వేల్, మార్చి19 (ప్రభాత ఉదయం): విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లలో 42 శాతం అమలు చేస్తు తెలంగాణ అసెంబ్లీలో బీసీ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించడం సంతోషకరమైన విషయమని బీసీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామక్రిష్ణ అన్నారు. బుధవారం ఆయన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ ను కలసి సన్మానించారు. బీసీ రిజర్వేషన్ల ను 42 శాతానికి పెంచుతు మద్దతు పలికిన అన్ని రాజకీయ పార్టీల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.



మంత్రి పొన్నం ప్రభాకర్కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

### మల్కాజిగిరి నియోజకవర్గంలో

# బస్సు రోడ్లను ఏర్పాటు చేయాలి

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, మార్చి19(ప్రభాత ఉదయం) మల్కాజిగిరి నియోజకవర్గం లో రద్దయిన బస్సు సర్వీసులను పునరుద్ధరించడంతోపాటు కొత్త రోడ్లలో బస్సు సర్వీసులను నడపాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కలిసి వినతిపత్రం అందజేశారు. బుధవారం శాసనసభ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా రవాణా శాఖామాత్యులు పొన్నం ప్రభాకర్ కలిసి మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలో కొత్త బస్సు రూట్లను ఏర్పాటు చేయాలని, ఆర్.టీ.సి రద్దు చేసిన కొన్ని రూట్లలో సర్వీసులను పునరుద్ధరించాలని, అదే విధంగా బస్సు షెల్టర్లు కూడా ఏర్పాటు చేయాలని అందజేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని రోజు రోజుకు ఆర్.టీ.సి బస్సు సౌకర్యాలను వినియోగించుకునే వారి సంఖ్య పెరుగుతన్న నేపథ్యంలో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఇదివరకే ఆర్.టీ.సి అధికారులకు, సంబంధిత మంత్రి వర్యులకు గతంలోనే సమస్య తీవ్రతను వివరిస్తూ వినతిపత్రాలు ఇవ్వడం విధితమే.. శాసనసభ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా మరోసారి సమస్యను గుర్తు చేస్తూ వినతిపత్రం అందజేశారు. కొత్తగా ఏర్పాటు చేయాలని కోరిన బస్సు రూట్లు.మాచబొల్లారం డివిజన్ మచ్చ బొల్లారం నుండి చార్మినార్,మచబొల్లారం నుండి ఇ.సి.ఐ.ఎల్,మచ్చబొల్లారం నుండి నానక్ రామ్ గూడ వయా సుచిత్ర,మచ్చబొల్లారం నుండి మెహదిపట్నం ,కౌకురు నుండి ఇ.సి.ఐ.ఎల్ వయా యప్రాల్ అమ్ముగూడ (భవన్ కాలేజీ), బాలాజీ నగర్ నుండి ఇ.సి.ఐ.ఎల్ వయా యాప్రాల్ .

వినాయక్ నగర్ డివిజన్ సికింద్రాబాద్ నుండి కాకతీయ నగర్ వయా సాయినాథ పురం,మౌలాలి డివిజన్ ఆర్.టీ.సి కాలనీ నుండి ఇ.సి. ఐ.ఎల్,మహాత్మా గాంధీ నగర్ నుండి ఇ.సి.ఐ.ఎల్ ,ఇ.సి.ఐ.ఎల్ నుండి అఫ్జల్ గంజ్ వయా ఆర్.టీ.సి.కాలనీ,గౌతమ్ నగర్ డివిజన్ సికింద్రాబాద్ నుండి ఐ.ఎన్. నగర్ వయా మహేంద్ర హిల్స్ రామాంజనేయ నగర్ బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని కోరిన బస్ స్టాపులు, గొల్నాక పోలీస్ స్టేషన్ (అల్వాల్) వద్ద,మిర్జల్ గూడ సాయి నగర్ %అ% రోడ్ , యాప్రాల్ గవర్నమెంట్ స్కూల్ వద్ద , నేరేడు మెట్ బాపూజీ నగర్ వద్ద ,యాప్రాళ్ అంబేద్కర్ విగ్రహం వద్ద మరియు ఏం.ఆర్.కృష్ణన్ విగ్రహం వద్ద,అదనపు బస్సు సర్వీస్ కల్పించాలని కోరారు.



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జిఎంఆర్

# వాస్తవాలకు అనుగుణంగా బడ్జెట్

### ఎమ్మెల్యే జిఎంఆర్

కొత్తకోట, మార్చి 19(ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ పై మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి , ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తూ వాస్తవాలకు అనుగుణంగా బడ్జెట్. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ,అన్ని రంగాలకు పెద్ద పీట వేసిన బడ్జెట్. ఎన్నికల హామీలు నెరవేరుస్తూ అన్ని పథకాలకు బడ్జెట్ కేటాయింపులు. అంకెల గారడీ లా కాకుండా వాస్తవాలకు అనుగుణంగా బడ్జెట్. బిఆర్ఎస్ అవాస్తవలను తిప్పి కొట్టే బడ్జెట్. గ్యారంటీలకు...రైతు భరోసాకు రూ.18,000 వేల కోట్లు, ఉచిత కరెంటుకు రూ.2,080 కోట్లు, చేయూతకు14861 వేల కోట్లు, సన్న వడ్లకు బోనస్కు రూ.1,800 కోట్లు, ఇందిరమ్మ ఇండ్లకు 12,571 వేల కోట్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ కి రూ.1143 కోట్లు, ఫ్రీ బస్సు రూ.4,305 వేల కోట్లు, 500కే గ్యాస్ సిలిండర్ పథకానికి రూ.723 కోట్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రూ.600 కోట్లు, రాజీవ్ యువ వికాసంకు 7000 వేల కోట్లు. ఎస్సి సంక్షేమం: రూ.40,232 కోట్లు పంచాయతీరాజ్ శాఖ: రూ.31,605 కోట్లు వ్యవసాయ శాఖ : రూ.24,439 కోట్లు నీటి పారుదల శాఖ: రూ.23,373 కోట్లు విద్యారంగం: రూ.23,108 కోట్లు విద్యుత్ రంగం: రూ.21,221 కోట్లు ఎస్టి సంక్షేమం: రూ.17,169 కోట్లు వైద్య రంగం: రూ.12,393 కోట్లు బిసి సంక్షేమం: రూ.11,405 కోట్లు రహదారుల, భవనాల శాఖ: రూ.5,907 కోట్లు మైనార్టీ సంక్షేమం: రూ.3,591 కోట్లు మహిళా శిశు సంక్షేమ శాఖ: రూ.2,862 కోట్ల కేటాయింపులు చేసి అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇచ్చిన ప్రజా ప్రభుత్వం.

అన్ని రంగాలకు సమ ప్రాధాన్యత ఇస్తూ, హామీలు నెరవేర్చాలా బడ్జెట్ రూపొందించిన గౌరవ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి గార్లకు ధన్యవాదాలు. ప్రత్యేకంగా కురుమూర్తి స్వామి అభివృద్ధి పనులకు 110 కోట్ల కేటాయింపులు చేసినందుకు నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు. దేశ చరిత్రలో కులగణన సర్వే చేసి.. ఎక్కడా ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా (బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ) రెండు బిల్లులను అసెంబ్లీలో ఆమోదింపజేసిన డైనమిక్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ , మహబూబ్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మిథున్ రెడ్డి , ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ , జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ , జిల్లా కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బెనహర్ , కురుమూర్తి దేవస్థానం చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు రాముల యాదవ్ , యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆవేజ్ , దేవరకద్రం దేవరకద్ర పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఫారూఖ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మాటకు కట్టుబడి ఉంటుంది

**కామారెడ్డి డిక్లరేషన్ అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం**

**రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తామని కామారెడ్డి లో ప్రకటన**

**ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ సూచన ప్రకారం చర్యలు**

**అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టి పాస్ చేయించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం**

**భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తుంది**


**కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి**



కూకట్పల్లి, మార్చి 19 (ప్రభాత ఉదయం) కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కేటాయిస్తూ అసెంబ్లీలో బిల్లు పెట్టి పాస్ చేయించడం అభినందనీయమని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. బుధవారం కూకట్ పల్లి నియోజకవర్గం లోని ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరుందిన కే.పి.హెచ్.బి కాలనీలో ఎస్ ఎస్ ఆర్ కార్యాలయం వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీ దేశంలో ప్రాజెక్టులు కట్టింది, పరిశ్రమలు పెట్టి ఈ దేశ అభివృద్ధిలో కీలక భూమిక పోషించిందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ది అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కేటాయిస్తామని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ హామీ మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టి ఆమోదింప చేయడం బీసీ వర్గాలకు భవిష్యత్తులో రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా ఎంతో న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తులో సైతం ఇచ్చిన హామీల కట్టుబడి పని చేస్తూ రాష్ట్ర సమాగ్రాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్లతోపాటు ఎస్సీ రిజర్వేషన్ల బిల్లు సైతం అసెంబ్లీలో పెట్టి ఆమోదింప చేయడం ఇది దేశ రాజకీయ చరిత్రలో మరుపురాని ఘట్టమన్నారు. కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి సంజీవరావు, కంటెస్టెడ్ కార్పొరేటర్ బి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుమార్ యాదవ్, రాజు ముదిరాజ్, కొమ్ము బాబురావు, గిరి నాయుడు, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు

# ఎల్లప్పుడూ అండగా ఉంటుంది



కూకట్పల్లి, మార్చి 19 (ప్రభాత ఉదయం) నిరుపేదలకు ముఖ్య మంత్రి సహాయనిధి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ కు చెందిన జి రామకృష్ణ అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందారు. అనంతరం కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ను ఆశ్రయించగా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద దరఖాస్తు చేయించారు.రూ. 60000 మంజూరి అయ్యాయి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దండుగుల యాదగిరి, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్, కృష్ణా రాజ్ పుత్, మోయిజుద్దీన్, సతీష్ గౌడ్, కుక్కల రమేష్, మల్లికార్జున యాదవ్, మధు గౌడ్, మేకల రమేష్, రమేష్, సునీల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.



### బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం

# అభినందనీయం

**కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుంది**

**రాజీవ్ యువశక్తి పథకంలో అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలి**

**కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**

కూకట్పల్లి, మార్చి 19 (ప్రభాత ఉదయం) కిందిస్థాయి కార్యకర్తల పోరాటపటిమతోనే కాంగ్రెస్ పార్టీ నేడు అధికారంలోకి రాగలిగిందని వారందరిని కాపాడుకోవాల్సిన బాధ్యత పార్టీపై ఉందని కచ్చితంగా వారిని కాపాడుకుంటుందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. పార్టీ అగ్ర నాయకుడు రాజీవ్ రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి రేవంత్ రెడ్డి మాట తప్పని నాయకుడు అయ్యాడు అన్నారు. యువత మహిళల అభివృద్ధి లక్ష్యంగా చేసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తుందని, వాటిని వినియోగించుకొని పురోగతి సాధించాలని సూచించారు. కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులతో బుధవారం బాలానగర్లోని పార్టీ కార్యాలయంలో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాజీవ్ యువశక్తి పథకంలో అర్హులైన కార్యకర్తలందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పార్టీ వారికి అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు.

### స్మితా సబర్వాల్కు వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి

# వాహన అద్దె ఎందుకు చెల్లించారు?

**వర్శిటీలో జరిగిన ఏజీ ఆడిట్లో అభ్యంతరాలు**

బుద్వేల్, మార్చి13(ప్రభాత ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా సీనియర్ ఐఏఎస్ అధికారిణీ, గత ప్రభుత్వంలో సీఎంఓలో ఆదనపు కార్యదర్శి హొదాలో ఉన్న స్మితా సబర్వాల్కు 90 నెలల పాటు నెలకు రూ. 63వేల చొప్పున రూ.56,70,000లు ఎందుకు చెల్లించారనే అంశంతో పాటు ఆర్థిక, విధాన పరమైనటువంటు మరో 12 అంశాలపై కేంద్ర ప్రభుత్వం అద్వర్యంలో నిర్వహించే ఏజీ అడిట్ అధికారుల బృందం అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలిసింది. 2024 అగస్టు నుంచి డిసెంబరు వరకు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ఏజే ఆడిట్ లో ఈ అంశాలు బయటకు రావడంతో ఒకటిన్నర నెలల క్రితం జరిగిన వ్యవసాయ విశ్వవిద్యాలయం పాలకమండలి సమావేశంలో ఈ అంశాలపై చర్చించినట్లు తెలిసింది. 12 అభ్యంతరాలలో గత సీ ఎం ఓ లో అదనపు కార్యదర్శిగా పనిచేసిన ప్రస్తుత తెలంగాణ పర్యాటక శాఖ కార్యదర్శి సీతా సబర్వాల్ కు చెల్లించిన వాహనం అద్దె విషయంపై ఆధారాలు ఉండటంతో ఈ అంశం ప్రధాన చర్చకు దారి తీసింది. వివరాలలోకి వెళితే.... 2016 అక్టోబరు నుంచి 2024 మార్చి వరకు అప్పట్లో సీఎంఓ లో అదనపు కార్యదర్శి హొదాలో ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారిణీ స్మితా సబర్వాల్ కు నెలకు రూ. 63వేలు కారు అద్దె రూపంలో 90 నెలలు రూ. 56,70,000 లను చెల్లించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరిగిన ఏజీ అడిట్ నివేధికలో ఆడిట్ అధికారులు ఈ చెల్లింపులపై అభ్యం తరం వ్యక్తం చేసినట్లు తెలిసింది. యూనివర్శిటీ ద్వారా నెల నెల అద్దెకు తీసుకుని చెల్లించిన ఇన్నోవా వాహనం టీఎస్ 08 ఈసీ 6345 ఎల్లో ప్లేట్ కాదన్నదిగా అడిట్ లో తేలింది. పవన్ కుమార్ అనే వ్యక్తి పేరు మీద ఉన్నట్లు ఆడిట్ అధికారులు తేల్చారు. సీఎంఓ కార్యాలయం లో పనిచేస్తున్న సీనియర్ ఐఏఎస్ స్మిత సబర్వాల్ నుంచి ప్రతి నెల వాహను అద్దె రశీదులు రావడం తో యునివర్శిటీ అదికారులు బిల్లులు చెల్లించారు. ఇప్పుడు ఆ విషయం చర్చనీయాంశంగా మారింది.



### వ్యవసాయ రంగానికి

# అండగా నిలిచిన బడ్జెట్

**కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి**

**రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఈ బడ్జెట్ దోహదం చేస్తుంది**

**ప్రజల భవిష్యత్కు భరోసా ఇచ్చింది**

**రైతంగానికి శక్తినిచ్చే బడ్జెట్:**

కొత్తకోట, మార్చి 19(ప్రభాత ఉదయం) అసెంబ్లీ లో ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్, గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అస్తవ్యస్తం చేసిందని, బీఆర్ఎస్ పాలకుల విధ్వంసాల నుంచి వ్యవస్థలను పునరుద్ధరింపజేసే దిశగా బడ్జెట్ను రూపొందించారని కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో రెవెన్యూ, ద్రవ్య లోటు తగ్గించే చర్యలు చేపట్టిందని, ఈ బడ్జెట్ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తుకు భరోసాని ఇచ్చేలా, అభివృద్ధికి బాటలు వేసేదిగా ఉందన్నారు. తెలంగాణ రైజింగ్ పేరుతో 2050 పాలసీ లక్ష్యాలకు అనుగుణంగా పథకాలు రూపొందించిన ఈ బడ్జెట్ అన్ని వర్గాల కలలను సాకారం చేస్తుందని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని పెంచేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని వ్యవసాయ రంగానికి రూ. రూ. 24,439 కోట్లు, రైతు భరోసాకు రూ. 18వేల కోట్లు , రైతు బీమా స్కీమ్ కోసం రూ 1.589 కోట్లు, సన్న వడ్లు బోనస్ కోసం రూ.1,800 కోట్లు, పశుసంవర్ధక శాఖకు రూ 1,674 కోట్ల రూపాయలు కేటాయించడంతో రైతులకు ఎంతో మేలు చేస్తుందని అభిప్రాయ పడుతున్నాను. సాగు నీటి రంగానికి రూ.23,373 కోట్లు కేటాయింపులు చేయడం శుభపరిణామని వ్యాఖ్యానించారు.వ్యసరంగానికి భారీగా నిధులు కేటాయింపు చేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. పాలమూరు పెండింగ్ ప్రాజెక్టులు అయినా కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్ సాగర్, తుమ్మిళ్ల, గట్టు ఎత్తిపోతల పథకాలకు నిధులు ఇవ్వడం వల్ల రైతులకు ఉపయోగపడే విధంగా రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. మూలధన వ్యయాన్ని రూ.36,504 కోట్లకు పెంచడం ద్వారా మౌలిక వసతులు పెరుగుతాయని, ప్రణాళికా బద్ధంగా రూపొందించిన ఈ బడ్జెట్లో సంక్షేమం, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా చేసిన కేటాయింపులు ప్రజా ప్రభుత్వ విధానాన్ని వెల్లడించాయని, ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీల అమలుకు బడ్జెట్లో తగిన కేటాయింపులు జరపడం కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. వలస జిల్లా అయిన మన పాలమూరు మన ముద్దుబిడ్డ అయిన సీఎం రేవంత్ రెడ్డి పెండింగ్ లో కొనసాగుతున్న ప్రాజెక్టులకు ఎక్కువ నిధులు ఇచ్చారు నిధులు రావడం వల పాలమూరు పంట పొలాలకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608